యంత్ర సేవ.. రైతులకు తోవ

- అన్నదాతలకు ఆసరాగా నిలుస్తున్న వైఎస్సార్ యంత్ర సేవా పథకం
- 17 గ్రూపుల రైతులకు రూ.కోటి విలువైన పరికరాల అందజేత
- 40 శాతం సబ్సిడీపై హర్షాతిరేకాలు
- తక్కువ అద్దెకే గ్రామాల్లో యంత్ర పరికరాలు



ఓగూరుపాడులో ట్రాక్టర్‌ను అందజేస్తున్న వ్యవసాయాధికారులు (ఫైల్)

నెల్లూరు రూరల్: ప్రస్తుత పరిస్థితుల్లో ఆధునిక వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారిస్తున్నారు. యంత్ర పరికరాలతోనే ఎక్కువగా వ్యవసాయాన్ని సాగిస్తున్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తోంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ యంత్ర సేవా పథకం రైతుల పాలిట వరంగా మారింది. గ్రూపులుగా ఏర్పడిన రైతులకు యంత్ర పరికరాలను సబ్సిడీపై ఇస్తుండటంతో వారికి ఎంతో సౌకర్యంగా మారింది.

గ్రూపుల ఏర్పాటు ఇలా..

వైఎస్సార్ యంత్ర సేవా పథకం ద్వారా వ్యవసాయ యంత్ర పరికరాలను పొందేందుకు ఆయా ప్రాంతాల్లోని రైతు భరోసా కేంద్రాల పరిధిలో కస్టమ్ హైరింగ్ సెంటర్లు ఏర్పాటవుతున్నాయి. రెండెకరాలకు పైగా వ్యవసాయం చేసే రైతు కన్వీనర్‌గా, మరొకరు కో కన్వీనర్‌గా, ముగ్గురు సభ్యులతో గ్రూప్‌ను ఏర్పాటు చేస్తారు. నెల్లూరు రూరల్ మండలంలోని 18 పంచాయతీల్లో 12, నగరపాలక సంస్థలో విలీనమైన ప్రాంతాల్లో ఐదు రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో 14, విలీన ప్రాంతాల్లో ఐదు కస్టమ్ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేశారు. యంత్ర సేవా పథకం ద్వారా ఒక్కో గ్రూపునకు రూ.15 లక్షల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలను ప్రభుత్వం అందిస్తోంది. ఇందులో పది శాతం పెట్టుబడి రైతుపై ఉండగా.. 50 శాతం రుణం వివిధ బ్యాంకుల ద్వారా అందుతోంది. 40 శాతం సబ్సిడీని ప్రభుత్వం అందిస్తోంది.

17 గ్రూపులకు లబ్ధి

నెల్లూరు రూరల్‌లోని గ్రామీణ ప్రాంతాలు, విలీన ప్రాంతాల్లో 2022 – 23కు గానూ 17 గ్రూపులకు రూ.కోటి వరకు లబ్ధి చేకూరింది. రూరల్ మండలంలో 18 వేల ఎకరాల్లో వరి, రెండు వేల ఎకరాల్లో మెట్ట పైర్లు సాగవుతున్నాయి. 5400 మంది రైతులు, 600 మంది కౌలు రైతులున్నారు. ఆయా ప్రాంతాల్లోని సీహెచ్‌సీ గ్రూపుల ద్వారా పొందిన వ్యవసాయ యంత్ర పరికరాలను స్థానిక రైతులకు అవసరమైన సమయంలో తక్కువ అద్దెకు ఇస్తుంటారు. గ్రూపు సభ్యుల వ్యవసాయ పనులు పూర్తయిన అనంతరం మిగిలిన రైతులకు అద్దె ప్రాతిపదికన ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్ర పరికరాలను ఇచ్చి వాటి ద్వారా వచ్చిన నగదును ఆర్నెల్లకోసారి బ్యాంకుల్లో రుణానికి సంబంధించి చెల్లిస్తారు. యంత్ర సేవా పథకం ద్వారా ట్రాక్టర్లు, ట్రాలీలు, రోటోవీటర్లు, పవర్ స్ప్రేయర్లు, గడ్డి కట్టే యంత్రం, కల్టివేటర్లు, లెవలింగ్ బ్లేడ్లు, తదితర పరికరాలను అందిస్తున్నారు. వీటి ద్వారా ప్రభుత్వం తమకెంతో సహకారం అందిస్తోందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



వైఎస్సార్ యంత్ర సేవా పథకం చాలా బాగుంది



గతంలో ఎన్నడూ లేని విధంగా వ్యవసాయ రంగంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ఇందులో భాగంగా వైఎస్సార్ యంత్ర సేవా పథకాన్ని ప్రవేశపెట్టడంతో రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటోంది. సీహెచ్‌సీ గ్రూపు సభ్యుల వ్యవసాయ పనులు ముగిసిన అనంతరం స్థానిక రైతులకు తక్కువ అద్దెకే యంత్రాలను ఇస్తున్నారు.

– నాగమోహన్, నెల్లూరు రూరల్ మండల వ్యవసాయాధికారి



ఈ చిత్రంలోని రైతు పేరు మస్తానయ్య. నెల్లూరు రూరల్ పరిధిలోని కోడూరుపాడులో ఊళ్లమ్మతల్లి సీహెచ్‌సీ కన్వీనర్. ఈ గ్రూపులో కో కన్వీనర్, మరో ముగ్గురు రైతులు సభ్యులుగా ఉన్నారు. వైఎస్సార్ యంత్ర సేవా పథకం ద్వారా ట్రాక్టర్, ట్రాలీ, రోటోవీటర్లు, పవర్ స్ప్రేయర్లు, గడ్డికట్టే యంత్రం, కల్టివేటర్లు, తదితర యంత్ర పరికరాలను ఈ ఏడాది అందుకున్నారు. 40 శాతం ప్రభుత్వ సబ్సిడీతో యంత్ర పరికరాలు అందడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



ఈ ఫొటోలోని రైతు జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరు రూరల్ పరిధిలోని కనుపర్తిపాడుకు చెందిన కార్తికేయ సీహెచ్‌సీ గ్రూపు కో కన్వీనర్. ఈ గ్రూపు ద్వారా రూ.14 లక్షల విలువజేసే ట్రాక్టర్, రోటోవీటర్లు, పవర్ స్ప్రేయర్లు, కల్టివేటర్లు, లెవలింగ్ బ్లేడ్లు, తదితర యంత్ర పరికరాలను ప్రభుత్వం ద్వారా పొందారు. స్థానిక రైతులకు అవసరమైన సమయంలో తక్కువ అద్దెకు యంత్ర పరికరాలను అందిస్తున్నారు.



ఈ చిత్రంలోని రైతు పేరు మురళి. నెల్లూరు రూరల్ పరిధిలోని ఓగూరుపాడుకు చెందిన సీహెచ్‌సీలో వెంకటేశ్వర గ్రూపునకు కో కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ ఏడాది రూ.11 లక్షల విలువైన ట్రాక్టర్, ట్రాలీ, పవర్ స్ప్రేయర్లు, బ్రష్ కట్టర్, పలు యంత్రాలను సబ్సిడీపై పొందారు. వ్యవసాయానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

క్లుప్తంగా

'దాహం.. దాహం' కవిత పరిచయ వేదిక



నారాయణరావుకు సత్కారం

నెల్లూరు(బృందావనం): కవి చిన్ని నారాయణరావు రచించిన దాహం.. దాహం దీర్ఘ కవిత పరిచయ వేదికను పురమందిర ప్రాంగణంలోని ఏసీ హాల్లో ఆదివారం నిర్వహించారు. పెన్నా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కవితను రచయిత్రి డాక్టర్ పెళ్లకూరు జయప్రద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నారాయణరావు నెల్లూరు సి.నా.రె అని కొనియాడారు. అనంతరం నెరసం కార్యదర్శి పాతూరి అన్నపూర్ణ, మద్దూరు శ్రీనివాసులు, కవి ఏటూరు నాగేంద్రరావు (హైదరాబాద్), కవి కంచనపల్లి ద్వారకనాథ్ (తిరుపతి), కవి మోపూరు పెంచలనరసింహం, ఆధ్యాత్మిక ఉపన్యాసకుడు బొగ్గరపు రాధాకృష్ణమూర్తిని సత్కరించారు. తొలుత కవి సమ్మేళనం, కవితల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. యువ కవి సుంకర గోపాల్, కవి, విమర్శకుడు శ్రీరామకవచం సాగర్, ప్రముఖ సాహితీ విమర్శకుడు మేడిపల్లి రవికుమార్, నవమల్లెతీగ సంపాదకుడు కలిమిశ్రీ, మెట్టు రామచంద్రప్రసాద్, గోవిందరాజు సుభద్రాదేవి, తోట సులోచన, పెరసం అధ్యక్షుడు అవ్వారు శ్రీధర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్ రాక నేడు

నెల్లూరు(దర్గామిట్ట): ఎస్సీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ జిల్లాలో సోమవారం పర్యటించనున్నారు. సైదాపురంలో నిర్వహించనున్న కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. గూడూరు, నెల్లూరు మీదుగా కావలి చేరుకొని అక్కడి నుంచి గుంటూరు పయనమవనున్నారు.

లోకోస్ యాప్‌లో నమోదు కావాలి

కొడవలూరు: ప్రతి పొదుపు సభ్యురాలు విధిగా 'లోకోస్' యాప్‌లో నమోదు కావాలని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం ఎస్ రుక్మిణి సూచించారు. కొడవలూరులో పొదుపు గ్రూపుల లీడర్లతో ఆదివారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పొదుపు సభ్యురాలు ఆధార్, బ్యాంక్ ఖాతా, ఫోన్ నంబర్‌తో లోకోస్ యాప్‌లోని ఎన్ఆర్ఎల్ఎం(నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్)లో నమోదు కావాలన్నారు. ఇందులో నమోదైన సభ్యులే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రుణాలు పొందేందుకు అర్హులవుతారని చెప్పారు. మండలంలో 1255 పొదుపు గ్రూపులు ఉండగా, ఇప్పటి వరకు 650 గ్రూపులకు సంబంధించిన సభ్యులు మాత్రమే లోకోస్‌లో నమోదయ్యారని తెలిపారు. మిగిలిన వారంతా వారంలో నమోదు పూర్తి చేసుకోవాలన్నారు. యాప్‌లో నమోదు సమయంలో పొదుపు సభ్యుల ఫొటోను తీయాల్సి ఉన్నందున విధిగా అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో సీసీ కే ఉదయ్ కుమార్, వీఓఏ జీ కవిత, తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణకు రూ.లక్ష విరాళం

పొదలకూరు : పట్టణంలోని షిర్డీ సాయిబాబా మందిరానికి టీ సుబ్బరామనాయుడు దంపతులు ఆదివారం రూ. లక్ష విరాళాన్ని అందజేశారు. గురుపౌర్ణమి సందర్భంగా చేపట్టనున్న అన్నప్రసాద వితరణ కోసం నగదు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బరామనాయుడు దంపతుల పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.సాయిబాబా మందిరం చైర్మన్ చీమకుర్తి రాజగోపాల్, సభ్యులు దేవరం రఘురామిరెడ్డి, లక్కాకుల ఆనందరావు, తరుగు ప్రభాకర్, చాగలేటి శ్రీహరి, కే కోటేశ్వరరావు,

పీఎం కిసాన్ ఈ - కేవైసీ గడువు పొడిగింపు

కొడవలూరు: పీఎం కిసాన్ ఈ–కేవైసీ గడువును నెలాఖరు వరకు పొడిగించినట్లు ఏఓ లక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 3,600 మంది రైతులు ఉండగా, ఇంకా 400 మంది ఈ–కేవైసీ చేయించుకోవాల్సి ఉందన్నారు. వేలిముద్రలు పడని కారణంగా ఈ–కేవైసీ చేయించుకోని రైతులకు ముఖగుర్తింపు ద్వారా చేసుకునే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ కేవైసీ చేయించుకుంటేనే పీఎం కిసాన్ నగదు అందుతుందని చెప్పారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మోటార్ సైకిల్ వేలం నేడు

కొడవలూరు: కోవూరు ఎస్ఈబీ స్టేషన్‌లో మద్యం అక్రమ రవాణా కేసులో పట్టుబడిన టీవీఎస్ రైడర్ మోటార్‌సైకిల్‌ను సోమవారం ఉదయం 10.30 గంటలకు బహిరంగంగా వేలం వేయనున్నట్లు కోవూరు ఎస్ఈబీ సీఐ ఆర్ నరహరిరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మోటార్‌సైకిల్ ధరను రూ.47 వేలుగా నిర్ణయించామన్నారు. ఆసక్తి కలిగిన వారు ముందస్తుగా రూ.4,700 ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు.

ఐక్య ఉద్యమాలతో సమస్యలకు పరిష్కారం



నెల్లూరు(బృందావనం): ఐక్య ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని, విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న జీఓ నంబర్ 117ను తక్షణమే రద్దు చేయాలని ఫ్యాప్టో చైర్మన్ వెంకటేశ్వరరావు కోరారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా నగరంలోని పురమందిరంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా ఫ్యాప్టో సదస్సును జిల్లా చైర్మన్ సురేంద్రరెడ్డి, సెక్రటరీ జనరల్ చిట్టేటి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఫ్యాప్టో రాష్ట్ర సెక్రటరీ జనరల్ మంజుల, రాష్ట్ర పరిశీలకులు రమణయ్య, చిరంజీవి, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లం వేణుగోపాల్, ప్రసాద్, హజరత్, రాజమనోహర్, దశరథరామయ్య, శేషు, నవకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పుస్తకాల వితరణ



నెల్లూరు (టౌన్): బాలాజీనగర్‌లోని గీతామయి బాలల ఆశ్రమంలో చిన్నారులకు పుస్తకాలు, పెన్నులను బీఈఎస్ ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా బీఈఎస్ సంస్థ అధ్యక్షుడు ఉచ్చి భార్గవ్‌రామ్ మాట్లాడారు. తమ సంస్థ ద్వారా ఉద్యోగాలు పొందిన వారి ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరిప్రసాద్, పూర్వ విద్యార్థులు పాండు, షంషీర్, మొహీష్, మస్తాన్, అశ్విని, అజయ్, ఆత్రేయ, తదితరులు పాల్గొన్నారు.

విద్యతో ఉజ్వల భవిష్యత్తు



నెల్లూరు(వేదాయపాళెం): విద్యతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు బాగా కష్టపడి ఉన్నత స్థితికి చేరుకోవాలని అగ్నికుల క్షత్రియ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరువత్తూరు శివ శంకర్ పేర్కొన్నారు. మూలాపేటలోని వీరశైవ కల్యాణ మండపంలో పదో తరగతి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను నెల్లూరు జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘ ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. అనంతరం అతిథులను సత్కరించారు. కేఎం డయాగ్నొస్టిక్స్ సెంటర్ రేడియాలజిస్ట్ తిరువత్తూరు మునికుమారి, డీకేడబ్ల్యూ అధ్యాపకుడు మల్లెంబాక వెంకట్రావ్, సీనియర్ అడ్వొకేట్ వేలూరు రవి, మూలస్థానేశ్వరాలయ ఈఓ ఆరంబాకం వేణుగోపాల్, మున్సిపల్ మాజీ చైర్మన్ దశరథరామయ్య, కంచి శ్రీధర్, సుగుణ, రవి, అగ్నికుల క్షత్రియ సంఘ జిల్లా అధ్యక్షుడు రాము, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీద మస్తాన్‌రావు జన్మదినం



బారాషహీద్ దర్గాలో అన్నదానం

నెల్లూరు(వేదాయపాళెం): రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు జన్మదిన వేడుకలను నూర్‌బాషా సంఘ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. నగరంలోని సంఘ జిల్లా కార్యాలయంలో కేక్‌ను నూర్‌బాషా సంఘ జిల్లా అధ్యక్షుడు సలీమ్ కట్ చేసి స్వీట్లు అందజేశారు. అనంతరం బారాషహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి అన్నదానాన్ని నిర్వహించారు. సంఘ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాబర్‌జాన్, జాయింట్ సెక్రటరీ మస్తాన్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మౌలాలీ, కోశాధికారి చినమస్తాన్, షరీఫ్, నగర ప్రధాన కార్యదర్శి మస్తాన్‌వలీ, ఎంప్లాయీస్ నేతలు సుభాన్, ఖాజావలీ, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ మందిరంలో పోటీలు



విజేతలతో నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): గురుపూర్ణిమను పురస్కరించుకొని సుజాతమ్మ కాలనీలోని కృష్ణ యోగ మందిర ప్రాంగణంలో గణపతి సచ్చిదానంద స్వామి దివ్యనామ సంకీర్తనల భజన పోటీలు, దత్తాత్రేయస్వామి అంశంపై వకృత్వ పోటీలను ఆదివారం నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. గణపతి సచ్చిదానంద కృష్ణ జ్ఞాన బోధ సభ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సర్వేపల్లి అజయ్‌కుమార్, సభ్యులు మస్తాన్‌రెడ్డి, సురేష్, టీవీఎస్ కల్యాణ సదన్ మేనేజింగ్ ట్రస్టీలు ఫణిరత్నం, రాఘవేంద్రరావు, భక్తులు శ్రీనివాసులురెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు జిల్లా జట్ల ఎంపిక



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): పల్నాడు జిల్లా నర్సరావుపేటలో ఈ నెల 8, 9వ తేదీల్లో నిర్వహించనున్న 8వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్, జూనియర్స్ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొననున్న జిల్లా జట్లను ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆదివారం ఎంపిక చేశారు. స్విమ్మింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సనత్‌కుమార్, స్విమ్మింగ్ కోచ్ నాగరాజు, సెలక్షన్ కమిటీ సభ్యులు శివశంకర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సుంకర మధు, సనత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన



నెల్లూరు రూరల్: చింతారెడ్డిపాళెంలోని నారాయణ వైద్య కళాశాలపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు. వైద్య విద్యార్థిని చైతన్య మృతికి నిరసనగా నారాయణ వైద్య కళాశాల ఎదుట ఆందోళనను ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. నేతలు యశ్వంత్, రాహుల్, బాలాజీ, అరుణాచలం, తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా అశ్వవాహనసేవ



నెల్లూరు రూరల్: కనుపర్తిపాడులోని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా అశ్వవాహనంపై స్వామివారు ఆదివారం విహరించారు. ఉభయకర్తలుగా తురకా సురేష్, సునీత దంపతులు, పెళ్లకూరు రఘుకుమార్, మాధవీరెడ్డి, హైదరాబాద్‌కు చెందిన ఓరుగంటి వెంకటసుబ్రహ్మణ్యం, అనిల్‌కుమార్, కవిత వ్యవహరించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త వెందోటి చంద్రశేఖర్‌రెడ్డి పర్యవేక్షించారు.

గురుపూర్ణిమ మహోత్సవాలు ప్రారంభం



విశేషాలంకారంలో సాయినాథుడు

నెల్లూరు(బృందావనం): బాలాజీనగర్‌లోని సాయి దర్బార్ అద్దాల మందిరంలో గురుపూర్ణిమ మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో ఆదివారం ప్రారంభించారు. బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరం నుంచి శ్రీరామచంద్రుల వారు సీతా, లక్ష్మణ, హనుమత్ సమేతుడై అద్దాల మందిరానికి విచ్చేశారు. తదుపరి విష్వక్సేనుల పూజ, కలశస్థాపన, జ్యోతి ప్రజ్వలన, ప్రత్యేక భజనలను జరిపారు. ఉభయకర్తలుగా కురిచేటి లక్ష్మీనారాయణరావు, వెంకటనాగమణి, బొమ్మిశెట్టి మురళీకృష్ణ, సునంద దంపతులు వ్యవహరించారు. ఈ సందర్భంగా మందిర మేనేజింగ్ ట్రస్టీ మధుసాయి మాట్లాడారు. గురుపూర్ణిమను పురస్కరించుకొని సాయినాథుడికి ప్రత్యేకాభిషేకాలు, షిరిడీ హారతులు, తదితర కార్యక్రమాలను సోమవారం నిర్వహించనున్నామని చెప్పారు. మందిర గౌరవ సలహాదారు పాబోలు రామసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు.

పాఠ్యాంశాల తొలగింపు దారుణం



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

నెల్లూరు (టౌన్): పాఠ్య పుస్తకాల్లో డార్విన్ సిద్ధాంతం, మూలకాల పట్టిక, తదితరాల తొలగింపు దారుణమని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. నగరంలోని యూటీఎఫ్ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని యూటీఎఫ్, జేవీవీ, ఉద్యోగ, ఉపాధ్యాయ పింఛనర్లు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.

జేవీవీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాలేషాబాషా, ప్రధానోపాధ్యాయుల సంఘ జిల్లా అధ్యక్షుడు చలపతి, ఎస్టీయూ జిల్లా నేత రాజమనోహర్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి శేషు, చలపతిశర్మ, మోడల్ స్కూల్స్ అసోసియేషన్ నేతలు జయరామ్, జేవీవీ నేత బుజ్జయ్య, తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఏర్పాటుకు విరాళం



నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఏర్పాటు చేయనున్న నూతన హుండీకి రూ.16,116 విరాళాన్ని దాతలు మంచికంటి శ్రీనివాసులు, కరుణ ఆదివారం అందజేశారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ రత్నం జయరామ్, ఈఓ అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు గూడంశెట్టి దొరబాబు, మల్లు రామ్మోహన్‌రెడ్డి, మాలెపాటి పద్మ పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే

నెల్లూరు(బృందావనం): డాక్టర్స్ డేను నగరంలోని పురమందిరంలో సృజన సాహిత్య, సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు దగ్గుపాటి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా డీఎంహెచ్ఓ పెంచలయ్య, ఆర్డీఓ మలోల, ఇన్ఫోటెక్ వైస్ ప్రెసిడెంట్ దేవేంద్ర, కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పేరూరి ప్రదీప్ హాజరయ్యారు. డాక్టర్లు పెంచలరెడ్డి, నిశ్చల ప్రసాద్‌రెడ్డి, వెంకటతరుణ్, రఘురామయ్య, రాము, దివ్యారెడ్డి, మారం సుధాకర్, రాకేష్, శ్రీవత్సవకుమార్, సత్యనారాయణ, తదితరులను సత్కరించారు. పవన్, నాగరాజు, ఐఎస్ రావు, మాధవి, కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

సీపీఐ నేతల నిరసన

నెల్లూరు(వేదాయపాళెం): యూనిఫాం సివిల్ కోడ్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సయ్యద్ సిరాజ్ పేర్కొన్నారు. ఈ మేరకు గాంధీబొమ్మ సెంటర్‌లో నిరసనను సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టారు. నేతలు అజీజ్, మున్నా, అహ్మద్, మధు, లతీఫ్, రాహుల్, ఎస్డీపీఐ జిల్లా అధ్యక్షుడు రఫీ, ముస్లిం ఫెడరేషన్ నేతలు మౌలానా అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

మందుల అందజేత

నెల్లూరు(బృందావనం): వికాస్ ఆరోగ్య దీపిక పథకం ద్వారా 18వ విడత ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని బాలాజీనగర్‌లోని వికాస్ ప్రజాహిత సేవా సమితి కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. పథకానికి సంబంధించి రూ.50 వేల చొప్పున నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ నాలుగు నెలలు అందజేశారని చెప్పారు.